# కథ; వ్యథ

"హల్లో!"

"హల్లో! ఎవరూ మాట్లాడుతూంట?"

"నే నేనండి భానుమూర్తిగారూ, శశిని"

"హల్లో శశీ! ఊరకరారు మహాత్ము లన్నట్లు మీరు యీరోజు నాతో మాట్లాడటం చాల వింతగావుంది. అందులోనూ ఆఫీసు టైమ్‌లో ప్రక్కింటివారి అమ్మాయి ఫోనులో నాతో మాట్లాడటం మరీ వింతగా వుంది. ఏమిటి విశేషాలు?"

"మీకూ యిప్పుడు కాఫీటయిమేగా! యిప్పుడు ఒకవిషయం చెప్పాలి. ఆ విషయం నెమ్మదిమీద చెప్పతాను."

"నెబుగురుగాని లెండి శశిగారూ! ఏం విశేషాలు? మా ఆవిడ ఏంచేస్తోంది?"

"మీ ఆవిడగురించే చిన్నమాట చెబుదామని ఫోనుతీశాను. మీ కమల చాల మంచిదండీ, ఏమంటారు?"

"ఆ! మంచిదే, అప్పుడప్పుడు కొద్దిగా వచ్చే తలతిక్క మినహాయిస్తే."

"మంచిమాటన్నారు. మీ ఆవిడనుగురించి నాకు అదే అనిపిస్తూవుంటుంది. ఆవిడ వట్టి అనుమానం మనిషి. మీ రేమీ అనుకోకుండావుంటే చెబుతాను. మీ ఆవిడ కింకా సొసైటీలో ఎల్లా మసలుకోవాలో తెలియదు."

"నే నేం అనుకుంటాను శశీ! వున్నమాట న్నావు. చూశావ్! కాలం మారిపోతోంది. మన నెహ్రూగారన్నట్లు దిన దినం మారుతూన్న కాలంతో నాగరికతతో మనం కూడ ముందడుగు వేయకపోతే వెనకపడిపోతాం. అప్పుడు మనల్ని వెనక్కి తిరిగి ఎవ్వరూ చూడరు. మా కమలకూ నవనాగరికతకూ చుక్కెదురు. ఆవిడకు యీ పాశ్చాత్య నాగరికతంటే అస్సలు గిట్టదు. వెర్రిమాలోకం! నీలాగ సొసైటీలో సోషల్‌గా మసలుకోవటం కమలకు తెలియదు."

"కథకులయినందుకు ఫోనులో కూడ దంచేస్తున్నారు. భేష్! కానీ మీ కమలను ఒకందుకు మెచ్చుకోవాలి. అల్లికపనులూ, కుట్టుపనులూ ఎంత బాగా చేస్తుందో! వంటలోమాత్రం ఏం తీసిపోతుంది? నల భీమ పాకం!! ఈ విషయంలోమాత్రం మీరు నిజంగా అదృష్టవంతులు."

"ఏమిటి శశీ! మా ఆవిడనుగురించి మొదలుపెట్టావ్? చంపక యింకా ఏమన్నా విశేషాలు చెప్పవుంటే."

"బావుంది, బావుంది. నేనసలు ఫోను తీసిందే మీ ఆవిడను గురించి ఒక ముఖ్యవిషయం చెప్పటానికి. మరింక యితరవిశేషాలు చెప్పమంటారే. భలే వారు!"

"ఆ ముఖ్యవిషయ మేదో ముందే చెప్పక యీ బంగాళాఖాతమంత ఉపోద్ఘాతంతో మాకు 'నో పెయిన్' ఖర్చు కలిగించటం నీకు భావ్యమా శశీ?"

"అయితే చెప్పతాను. చెప్పబోయేది నాందీ ప్రస్తావన. మీరీ రోజు ఆఫీసుకు వెళ్ళిన తర్వాత ఊసుపోక మీ యింటికి వెళ్ళాను."

"ఏవన్నా మాగజైనులు తీసుకు పోదామనో లేక మా ఆవిడతో కాలక్షేపానికో వెళ్ళివుంటావు అంతేనా?"

"నిజమే ననుకోండి. కానీ నేవెళ్ళేసరికి మీ యిల్లు తాళం వేసివుంది."

*~~~~~~~~~~*

శ్రీ తీగవరపు రామకృష్ణారావు

*~~~~~~~~~~*

"ఏమి టేమిటి? కమల ఏమయింది?"

"నేను మొదట ఆశ్చర్యపోయాను. గుమ్మందగ్గరకువెళ్ళి చూతునుగదా తాళం చెవి కిందబడివుంది. బజారు పనిమీద వెళ్ళి వుంటుందేమో అనుకున్నాను. ఇంత అజాగ్రత్తగా తాళంచెవి పడవేసి పోయిందేమా అనుకొని, మేగజైను లేమయినా తీసుకొందామని (ప్రక్కింటివాళ్ళం, మనకీ మనకీ మధ్య భేదమేమిట నే వుద్దేశ్యంతో) తాళంతీసి లోపలకు వెళ్ళాను"

"ఏమయింది తర్వాత?"

"ఏముంది, లోపలకు వెళ్ళి చూసేసరికి నాగుండె ఆగిపోయింది!"

"త్వరగా చెప్పవూ ఎందుకాగిపోయిందో! యిదేమన్నా డిటెక్టివ్ కథా, యింత సస్పెన్సు......?"

"అంత తొందరయితే ఎలాగ? అతి ఆనందకర విషయాలు, అతి దుఃఖకర విషయాలు హఠాత్తుగా చెప్పకూడ దంటారు. ఇంట్లోకి వెళ్ళేసరికి ఏగదిలో చూసినా బట్టలు చిందరవందరగా విసిరి పారేసి వున్నాయి. డ్రాయర్లు, కుర్చీలు తలక్రిందులుగా పడిపోయి వున్నాయి. ఏం చెప్పను? గదులన్నీ భీభత్సంగా వున్నాయి."

"ఆ! ఆ!!"

"ఈరోజు భానుమూర్తిగారింట్లో ప్రణయ కలహమో, లేక ప్రళయ కలహమో అనుకుంటూ మీ డ్రాయింగ్ రూములోకి వెళ్ళాను. అక్కడ మీ డ్రాయరుమీద ఒక ఉత్తరం వున్నది"

"ఏమిటీ! లెటరే?"

"ఆ! ఆ లెటరు యిప్పుడు నాదగ్గరే వున్నది. తుచ తప్పకుండ వున్నదున్నట్లు చదువుతాను వినండి. 'ప్రియమైన భర్తగార్కి...' వింటున్నారా భానుమూర్తి గారూ?"

"ఆ! ఆ! చదువు"

"వినండి! 'పతియే ప్రత్యక్ష దైవమంటే పూర్తిగా కాకపోయినా కొద్దిగానన్నా నమ్మేవాళ్ళలో నేనొకతెను. స్త్రీ ఎంత కఠినమైన శిక్షనైనా భరించగలుగుగాని తన భర్త మరొకవనితను ప్రేమించుతున్నాడంటే ఏ మాత్రం సహించదు. చాల రోజుల నుంచి చూస్తున్నాను మీ ప్రవర్తన. నాతో చనువుగా ఎప్పుడు మాట్లాడారు? కమలా సినీమాకు పోదాం రా అని నోరార ఎప్పుడైన పిలిచారా? నగలు లేకపోయినా బాధపడను. చీర లేకపోయినా చింతించను. కానీ మీరు మనసు విప్పి నాతో మాట్లాడకపోతే ఎలా సహిస్తాను? మీ ప్రవర్తన యింతగా మారటానికి కారణం యీరోజు పొద్దున్న తెలిసిపోయింది. ఇంతకాలం మీ రాడుతున్న నాటకం బయలుపడిపోయింది. మీ ప్రియమైన, హృదయ రాణియైన 'చంచలకు' మీరు వ్రాసిన ప్రేమలేఖ బయటపడింది...సరేగానీ యీ 'చంచల' ఎవరండోయ్? అగ్నిసాక్షిగా పెళ్ళాడిన భార్య వుండగా...'"

"హరిహరీ! కొంప మునిగింది శశీ! కొంప మునిగింది. ప్రేయసి లేదు గీయసి లేదు. చంచల నా కథలలో ఒక పాత్ర. ఈ మధ్య ఉత్తరాల కథలు పడ్డాయి పత్రికలలో చూసావ్? ఆ మోడల్‌లో ఒక చిన్న కథానిక వ్రాద్దామని 'యీరోజు వుదయం మొదలుపెట్టాను: వచ్చిన యిబ్బంది ఏమిటంటే, మరొక డెంగుకని నా పేరె హీరోకు తగిలించాను. దాంతో వచ్చిపడింది చిక్కు. వట్టి అనుమానం మనిషని ముందే చెప్పాగదూ! కథలో వుత్తరం చూసి నిజమైన ప్రేమలేఖగా భ్రమించింది కమల. నీకు తెలియదూ శశీ! నా మనస్తత్వం? కొంపదీసి ఆ వుత్తరం చదివి ఏ అఘాయిత్యమన్నా చేసుకోలేదుగదా? మిగిలింది చదువు..."

"చదువుతున్నా వినండి...'ఆ చంచలకూ

(48-వ పేజీ చూడండి)

# కథ; వ్యథ

(33-వ పేజీ తరువాయి)

మీకూ గల పవిత్ర ప్రేమను నేనడ్డం రా దలచుకోలేదు. కలకలం మీరు సుఖంగా వుంటమే నాకు కావలసింది. నయం, యీనాటికైనా నిజం బయటపడింది. లేకపోతే ముసుగులో గుద్దులాటలాగ మీరూ నేనూ ఎంతో కాలం బాధపడాల్సి వచ్చేది. మీరు మీ ప్రేయసీ సుఖంగా వుండండి. ఇక నా సంగతంటారా, నేను యీ క్షణమే పుట్టింటికి వెళ్లిపోతున్నాను. ఇక సెలవ్..."

"హతవిధీ! కమల పుట్టింటికి వెళ్లిపోయిందా? ఎంత ఘోరం! కథ యింత కల్లోలం తెచ్చిపెడుతుందనుకోలేదు. ఏదో పత్రికలవాళ్ళు నాలుగురాళ్లు పడేస్తున్నారుగదా అని కథలు వ్రాయడం మొదలెడితే పర్యవసానం యిదా? ఆవిడకు అసలుసంగతి వివరించి కోపం చల్లార్చి పుట్టింటి నుంచి తీసుకురావాలంటే తాతలు దిగొస్తారు. ఇంకేముంది శశీ! గుండె ఆగిపోయింది. చచ్చాను!!"

"ఆ! ఆ!! చావద్దు! చావు మాత్రం అంత తేలికగా వుందిటండీ భానుమూర్తి గారూ?"

"నవ్వుతావేం శశీ? కొంప మునిగి వస్తుంటే నీకు నవ్వులాటగా వుందిగదూ!"

"అయ్యో! మీరలా మాటిమాటికీ చావటం నాకే మాత్రం యిష్టంలేదు. మిమ్మల్ని బ్రతికించేస్తున్నాను. చూడండి, ఒక్క చిన్న విషయం. ఇప్పుడు నేను ఫోనులో మాట్లాడినదంతా ప్లాటుగా తీసుకొని ఒక్క చిన్న కథానిక వ్రాస్తే ఎలాగుంటుందం దంటారు 'భానుశ్రీ' గారూ?"

"చంపావ్ ఫో! నీ కథ సంగతేమో గానీ నే నిప్పుడు రెండు మూడు కాఫీలు తాగితే గానీ తేరుకునేట్లు లేను." ★

# మంచాలు-వానిపరిశుభ్రత

(36-వ పేజీ తరువాయి)

అక్కడవున్న అరుగుయొక్క ఇంట్లో ప్రవేశించినాయి పాపం కొన్ని ఆ యింటి ఆవిడ వంటిమీద కూడా ఎక్కినాయి. అంతటితో ఆవిడ మంచాని కున్న నల్లులు దులపటంమాని, ఆవిడ వంటి మీదనున్న నల్లులు దులుపుకొనవలసి వచ్చినది.

మంచాలకు వార్నిషు వేశాక, మాసిపోయిన నవారు అల్లితే బాగుండదు. శుభ్రపరుస్తే బాగుంటుంది. సులభంగా శుభ్రపరిచే విధానం చెప్తాను. నవారు మంచాన్ని విప్పేసి, ఉతుకుటకు వీలుగా కట్టలుకట్టి రాత్రి చన్నీళ్లలో నానబెట్టవలెను. ఉదయం చారెడు బట్టల సోడా, చారెడు సున్నం మనం నీళ్ళు కాచుకునే కాగులో వేసి నీళ్లుపోసి, నానిన నవారు కాగులో వేసి మూతిపెట్టి పొయిక పెట్టవలెను. ఒకగంటతరువాత కాగులోంచి పొగ వస్తుంది. అప్పుడు కాగు పొయ్యిమీంచి దింపి నవారు చల్లారినాక, దాన్ని ఇంట్లో పని మనిషిచేత కాని, చాకలిచేత కాని శుభ్రంగా ఉతికించవచ్చు. పంపులున్నవాళ్లు ఇంట్లో నే వుతుకుకొనవచ్చు. ఒక అణా నీలిమందు తెచ్చి, పొడిచేసి గుడ్డలో మూటకట్టి, కొద్ది నీళ్లలో పడవేస్తే నీళ్ళు నీలంగా అయిపోతాయి. శుభ్రముగా జాడించిన నవారు ఈ నీళ్ళలో ముంచి ఆరవేస్తే తెల్లగా వుంటుంది. నీలిమందు మూటకట్టి ఎందుకు వెయ్యాలి? నీలిమందు నీళ్లలో కలిపితే నీళ్లలో సరిగా కలువదు. అందుచేత నవారుకు సరిగా పట్టదు. నవారు తెల్లతెల్లగా, నల్ల నల్లగా వుంటుంది. నీలిమందు మూటకట్టి వేస్తే నీలిమందు నీళ్లలో సరిగా కలసి నవారంతటను సమానంగా పట్టుకుంటుంది. బాగుంటుంది. అపుడు నవారు తీరిక చూచుకొని మంచానికి అల్లుకొనవచ్చును. నవారు రెండు మూడు రోజులలో మనకు వుపయోగపడుతుంది. తొందరగా చిరిగిపోదు. బాగుగా స్వంతం చేసుకున్నామనే తృప్తికూడా వుంటుంది. బస్తీల్లో నవారు వుతుకుటకు చాకలి రెండు మూడు రూపాయలు తీసుకుంటాడు. పైగా 15 రోజులు చేస్తాడు. అంతడబ్బు యివ్వలేని మధ్యతరగతి కుటుంబీకులు, ఆ మాసిపోయిన నవారే వాడుకోవలసి వస్తుంది. కాబట్టి అర్థ రూపాయి మాత్రం ఖర్చుపెట్టి నవారును పైచెప్పిన విధంగా బాగుచేసుకోవచ్చు. ఈ విధంగా చేస్తే నల్లులబాధ షుమారు నాలు సంవత్సరముల వరకు వుండదు. ★

జి. సీతాదేవి

ఉచితం:

యువ్వనములోని దురభ్యాసములవలన కలిగిన దుష్ఫలితాలనివారణకు, పురుషుల సెక్సు స్పెషలిష్టులను సంప్రదించండి.
లక్షణాలు వ్రాస్తూ జవాబుకవరుపంపుడు.
ది ఎగేట్ హెల్తు ఇన్స్టిట్యూట్,
మద్రాసు-10,

ఏజంట్లు కావలెను
* బారాబతి రాఫిల్ - లాటరీ టిక్కెట్లు *
అమ్ముటకు కమీషను, బోనస్ పద్ధతులపై
ఏజంట్లు కావలెను.
వివరములకు:
చెరుకుపల్లి విశ్వనాథం.
స్పెషల్ డిస్ట్రిబ్యూటరు:
బ్రాడీపేట : గుంటూరు.

కిర్లోస్కరు వాల్వులు
*ఫూయిస్ వాల్వులు-రిఫ్లెక్సు వాల్వులు -ఫుట్ వాల్వులు... కావలసిన సైజులలో పంపుసెట్లకూ... వాటర్ వర్కుసుకూ...
* ఇతర తయారీలలో అవసరమయ్యే అన్నిరకాల వాల్వులు.
తాతా - ప్రభాత
బకింగుహాం పేట... విజయవాడ-




త్వరలో తశ్శాంతి???

ఏ సమయంలోనైనా అప్పుడప్పుడు అగినటో రోజోలా (మాత్రలు) బాగుగా పనిచేయును. క్లిష్టతరి స్థితులలోనైనాసరే. ఏవిధమైన హానిచేయక 100% గుణము గ్యారంటీ యిచ్చుచున్నాము. హెచ్చరిక:— కడుపుతోనున్నవారు దీనిని వాడిన ఎబార్షను జరుగును గాన అట్టివారు వాడరాదు. సామాన్యమైనది రు.7-2-0, శక్తివంతమైనది రు 20-4-0 మాత్రము.
లోబఔషధాలయు, షహర్ పూర్, కలకత్తా-38.